
## కొత్తూరు సుబ్బరాయునికి 200 గ్రాముల
## వెండి పళ్లెం, 40 వేలు విరాళం..!


### ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.





**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు. పాణ్యం నవంబర్ 23:**
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 200 గ్రాముల వెండి ప్లేటు, 40 వేలు నగదును భక్తులు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. నంద్యాల పట్టణమునకు చెందిన కోమ మహేశ్వర్ వారి కుటుంబ సభ్యులకు స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 200 గ్రాముల వెండి పళ్ళెము, అదేవిధంగా పాణ్యం మండలం భూపనపాడుకు చెందిన ఆవుల సుదర్శన్ 25 వేల రూపాయలు, హైదరాబాద్ పట్టణమునకు చెందిన జైనికల భారతి అనే భక్తురాలు 15 వేల రూపాయలు విరాళంగా సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు.

## మెడికల్ కాలేజీల ప్రవేటీ కరణను వ్యతిరేకిస్తూ..
## దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో కోటి సంతకాలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:**రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రవేటికరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు చేపట్టినట్టు నంద్యాల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపదక్ష్యులు దాల్మిల్ అమీర్ భాష పేర్కొన్నారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు నంద్యాల జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు కారు రవికుమార్ నంద్యాల నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ యం యస్ సి మనోజ్ కుమార్ నంద్యాల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్ భాష మేధావుల సంఘం అధ్యక్షులు రసూల్ ఆజాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ భాష జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృత రాజ్ కో ఆప్షన్ మేంబర్ శోభారాణి క్రిస్టియన్ సెల్ మేంబర్ ఇంజెర్ల ప్రేమ్ కుమార్ , కిరణ్ ,దినేష్ , కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి.

### -సిఐ సతీష్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి.

### -జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దయ్య.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23**కుమ్మరులు రాజకీయంగా, ఆర్థికంగా బలపడటమే ధ్యేయంగా ఎదగాలని జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దయ్య అన్నారు. నంద్యాల పట్టణంలో భగత్సింగ్ గ్రంధాలయ భవనంలో ఆదివారం జిల్లా కుమ్మరుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి బలరాం అధ్యక్షత జరిగిన సమావేశంలో మద్దయ్య మాట్లాడారు. అంతకు ముందు సిఐ సతీష్ కుమార్ హత్యను తీవ్రంగా ఖండిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. మద్దయ్య మాట్లాడుతూ సతీష్ కుమార్ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆయన భార్యకు రూ.5కోట్ల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బలరాం మాట్లాడుతూ సతీష్ కుమార్ పిల్లలకు కె.జి నుంచి పిజీ వరకు ఉచిత విద్య అందించాలన్నారు. సతీష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. సతీష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, రాష్ట్ర శాలివాహన డైరెక్టర్ కుమ్మరి సుధాకర్, మహానంది అధ్యక్షులు నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు, కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుల కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్న జనసేన పార్టీ.

### - నంద్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ మరియు ఆటవిక శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పై అభిమానంతో, జనసేన పార్టీ విధానాలకు ఆకర్షితులై జనసేన పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తూ, ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన 220 (నలుగురు తెలంగాణా రాష్ట్రానికి సంబంధించిన) మంది క్రియాశీలక జనసైనికుల కుటుంబాలకు అండగా, వారికి భరోసా కల్పించేందుకు 23 తేదీ ఆదివారం నాడు, తాడేపల్లిలోని శ్రీ అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే కార్యక్రమంలో ఒకేరోజు ఒక్కొక్క కుటుంబానికి ?5 లక్షల చొప్పున, మొత్తం ?11 కోట్ల రూపాయల విలువైన చెక్కులను జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ తరపున జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు కొణిదెల నాగ బాబు, టి.శివశంకర్ రావు, రామ్ తాళ్ళూరి బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు.

**అయితే ఇప్పటి వరకు జనసేన అందించిన బీమా వివరాలు:**
చనిపోయిన జనసైనికులు/వీరమహిళలు: 893
అందించిన బీమా మొత్తం: ?44,65,00,000 (44 కోట్లు 65 లక్షలు), యాక్సిడెంట్ కేసుల్లో లబ్ధిపొందిన వారు: 533
అందుకున్న మొత్తం: ?2,08,61,424
ఇన్సూరెన్స్ మొత్తం విలువ: ?46,73,61,424
కార్యకర్తలు మరియు వారి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం అండగా నిలుస్తున్న పార్టీ జనసేన అని జనసేన పార్టీ నంద్యాల జిల్లా నాయకులు దండు మురళీకృష్ణ తెలిపారు.

## వయోవృద్ధుల ఆశ్రమంలో సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:**
నంద్యాల పట్టణం సాయి ఈశ్వర్ నగర్ లోని వయోవృద్ధుల ఆశ్రమంలో శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , గోస్పాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి తులసిరెడ్డి , జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ రాజు పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని సాయిశ్వర్ నగర్ లో ఉన్న వయోవృద్ధుల ఆశ్రమంలో శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ని గుర్తు చేసుకుంటూ ఆయన చేసిన సేవా కార్యక్రమాలు చేయడం కాకుండా మానవ అతీత శక్తులు కలిగిన మహోన్నత వ్యక్తి కావడం వల్లనే లక్షల మందికి వైద్యము విద్యను అందించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన మహనీయుని గుర్తు చేసుకోవడం ఎంతో ధన్యమని కొనియాడారు.
రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను నిర్వహించడం కూడా మహాత్ములకు ఘన నివాళులు అర్పించడమే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల ఆశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వృద్ధులకు కేకును పంచిపెట్టి వారికి కావాల్సిన పండ్లు పలహారాలు అందజేశారు.సత్య సాయి బాబాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని అందరితో ప్రేమ ఆప్యాయతలు రాగద్వేశాలు లేకుండా ఆయన సూచించిన ఆదర్శాలను అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో దీబగుంట్ల సింగల్ విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి , నంద్యాల టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప , నంద్యాల 38వ వార్డు టిడిపి ఇన్చార్జి దే రెడ్డి శివనాగిరెడ్డి , చాబోలి గ్రామ టిడిపి నాయకులు షబ్బీర్ , మనోహర్ , కానాల టిడిపి నాయకుడు లాయర్ బాబు , వయోవృద్ధుల ఆశ్రమ నిర్వాహకుడు నారాయణ పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రజలకు ఆదర్శప్రాయులు.







### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 23:**
నంద్యాల పట్టణం సంజీవనగర్‌లోని సత్య సాయి కళ్యాణమండపంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు భగవాన్ సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భగవాన్ సత్య సాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. “భగవాన్ సత్య సాయి బాబా బోధనలు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాలకు చేరాయన్నారు. ప్రతి కుటుంబంలో ఆయన ప్రార్థనలు వినిపిస్తున్నాయంటే, ఆయన ఆధ్యాత్మిక ప్రభావం ఎంత విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు,” అని అన్నారు. విద్య, వైద్యం, తాగునీటి సరఫరా వంటి రంగాల్లో సత్యసాయి ట్రస్ట్ అందిస్తున్న సేవలు లక్షలాది ప్రజలకు జీవితాంతం నిలిచే వరమని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో తాగునీటి కొరత ఉన్న అనేక జిల్లాల్లో సత్య సాయి సిపిడబ్ల్యూ పథకాలు అమలు చేయడం ద్వారా బాబా సేవలు ప్రజలకు చేరువయ్యాయని వివరించారు.“కేజీ నుంచి ఉన్నత విద్య వరకు విలువల ఆధారిత విద్యను ఉచితంగా అందిస్తూ, విద్యార్థులను సమాజ సేవకు సిద్ధం చేసే వ్యక్తిత్వ వికాసం సత్య సాయి ఆశ్రమం ప్రత్యేకత,” అని కలెక్టర్ అన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తూ, వారికి స్ఫూర్తిదాయకంగా ఉండటం బాబా బోధనల మహత్తు అని అన్నారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో ప్రసిద్ధిగాంచిన సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం బాబా కరుణా భావానికి ప్రతీక అని కలెక్టర్ పేర్కొన్నారు. “ఇలాంటి సేవా తత్పరత మనందరిలో పెరిగి, సమాజం పట్ల బాధ్యతతో సేవ చేయాలనే స్ఫూర్తి కలగాలని భగవంతున్ని కోరుకుంటున్నాను,” అని కలెక్టర్ తెలిపారు. అనంతరం సత్య సాయి శత జయంతి సందర్భంగా ముగ్గురు మహిళలకు కుట్టు మిషన్లు, ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు.

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా
## భగవాన్ శ్రీసత్యసాయి శత జయంతి వేడుకలు.

### కోటపాడులో ర్యాలీ, విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ. - ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీఓ సి శివ మల్లేశ్వరప్ప.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ నవంబర్ 23:**
మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా జరిగాయి. దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అన్నెం. నాగ మల్లేశ్వరా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఊరేగిస్తూ ఆధ్యాత్మిక సత్యసాయి అమృతవాహిని సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీఓ సి శివ మల్లేశ్వరప్ప చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ప్రేమ శాంతి సత్యం ధర్మం అహింస అనే ఐదు మానవతా విలువలు విశ్వసనీయత పాటించిన వారే వారే నిజమైన మానవులని మానవ జాతికి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు సకల మానవాళికి మార్గదర్శకాలు అని ఎంపిడిఓ సూచించారు. దానధర్మాచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 60 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని ఉచితంగా పంపిణీ చేసి సత్యసాయి బోధించిన అక్షర సత్యాలను ఆధ్యాత్మిక మంచి జీవన మార్గాలను వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో శ్రీ భగవాన్ సత్య సాయిబాబా భ క్తులు భక్తులు నేడు బాబా వారి శతజయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారని తెలియజేశారు.
విద్యా వైద్య ఉద్యోగ కార్మిక కర్షక అన్ని వర్గాల ప్రజలకు ఈ సమాజానికి శ్రీ సత్యసాయి బాబా చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు వర్ణించ వీలు కాదని దాన ధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరెడ్డి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నీటి సంఘం వైస్ చైర్మన్ భూసిరెడ్డి,గ్రామ ప్రముఖులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# ఆన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ షోరూమ్ ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.












**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:**
పేద,మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని బంగారు తొడుగు తొడిగిన వెండి ఆభరణాలు అందుబాటులోకి తీసుకొని రావడం శుభపరిణామం అని న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ పేర్కొన్నారు.
నంద్యాల శ్రీనివాస్ సెంటర్ దగ్గర ఉన్న మోర్ ఎదురుగా నూతనంగా ఆన్సర్ , అమీర్ ఏర్పాటుచేసిన ఆన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీస్ షోరూమ్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించడం జరిగింది.




ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. అన్సర్ జువెలరీస్ చాలా నాణ్యతతో నమ్మకమైన గోల్డ్ ను డైమండ్స్‌ను మనకు అందిస్తుందని, అలాగే బంగారు తొడుగు తొడిగి వెండితో తయారుచేసిన ఆభరణాలు ఇక్కడ లభిస్తాయి అన్నారు. పేద ,మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఆభరణాలు నంద్యాలలో తీసుకొచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో బంగారు ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. చావుక ధరలతో వివిధ రకాల ఆభరణాలు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ప్రతి ఒక్కరు వచ్చి ఇక్కడ ఏర్పాటు చేసిన డిజైన్స్ ను చూడాలన్నారు . మార్కెట్ తో పోల్చుకుంటే సరసమైన ధరలకే నాణ్యతతో కూడిన బంగారు ఆభరణాలు అందించడం అన్సర్ జువెలర్స్ ప్రత్యేకత అన్నారు. వెడ్డింగ్ సీజన్ సందర్భంగా సరికొత్త ఆఫర్లతో ఆన్సర్ జువెలరీస్ మన ముందుకు వచ్చిందని నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లక్కీ డ్రాను తీయడం జరిగింది అందులో మొదటి బహుమతిగా కారు పొందినవారు బాలాజీ కాంప్లెక్స్ కు చెందిన అనురాధ , రెండవ బహుమతిగా స్కూటీ పొందినవారు ఫరూక్ నగర్ కు చెందిన మాలన్బి కి శుభాకాంక్షలు తెలియజేసి వారికి కార్ కీస్ ను బహుకరించారు. అనంతరం మంత్రి ఫరూక్ ని ఆన్సర్ జువెలరీస్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి విజయ్ కుమార్, కాజా మొహిద్దిన్, జైలాన్ , నిరంజన్ రెడ్డి, కొండారెడ్డి, చలం బాబు, బుగ్గ రాముడు, కృపాకర్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

---

## రాష్ట్రమంత్రి నారా లోకేష్ మెగా ద్వారా డిఎస్సి లో 15,941 కుటుంబాల్లో వెలుగులు. నింపారు. - ఎన్ ఎండి .ఫిరోజ్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:**
జమియాత్ ఉలేమా నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో స్థానిక మూలాన్ పట్టి లోని మున్సిపల్ ఉర్దూ స్కూల్ నందు మైనారిటీ సంక్షేమ శాఖ సీఈడీఎం ద్వారా ప్రత్యేక శిక్షణ పొంది ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉర్దూ టీచర్లుగా నియామకాలు పొందిన నంద్యాల నియోజకవర్గానికి చెందిన 11 మంది అభ్యర్థులను ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో డీఎస్సీ రిక్రూట్‌మెంట్ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి 15,941 మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారు. ఈ నియామకాలు కేవలం ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పించడంలో లోకేష్ కృషి ఫలితంగా వందలాది మైనారిటీ అభ్యర్థులు ఉత్తీర్ణత






సాధించి ఉద్యోగాలు పొందరాని తెలిపారు. అదే విధంగా, మైనారిటీ విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించి 500కు పైగా మైనారిటీ అభ్యర్థులకు ఉద్యోగాలు సాధించడంలో మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాత్రను ఆయన ప్రశంసిస్తూ వారి మార్గదర్శకత్వం,సమర్థత వల్ల ఈ డీఎస్సీ లో మైనారిటీలకు గణనీయమైన పోస్టులు వచ్చాయన్నారు.
ఈ విజయాల వెనుక సీఈడీఎం ట్రైనర్లు చూపిన అంకితభావాన్ని, సమర్థవంతమైన శిక్షణ, పట్టుదలతో చేసిన మార్గనిర్దేశం కారణంగా నంద్యాల నియోజకవర్గానికి చెందిన 11 మంది ఉర్దూ మీడియం అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడం ఎంతో గర్వకారణమని ఎన్ ఎం డి ఫిరోజ్ వారిని అభినందించారు. అదే విధంగా నూతనంగా ఎంపికైన ఉర్దూ టీచర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉర్దూ మీడియంలో విద్యను అభ్యసిస్తున్న యువత బంగారు భవిష్యత్తు కోసం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షుడు హాఫీజ్ అంజాద్ భాష, జామియాత్ ఉలేమా నాయకులు, సి ఈ డి ఎం ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకులు అజీజ్, టీడీపీ నాయకులు అఫ్జల్ భాష, అన్వర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో.. రైతన్న మీకోసం కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ నవంబర్ 23:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రేపటి నుంచి డిసెంబర్ మూడవ తారీకు వరకు రైతన్న మీకోసం అనే కార్యక్రమము నిర్వహించూ తామని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 24.11.25 వ తేదీ నుండి 29.11.25 వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గల రైతు కుటుంబాల ను గ్రామస్థాయి టీం సందర్శించి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం వివరించబడుతుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సందేశం కలిగిన కరపత్రాలను రైతులకు అందజేసి వ్యవసాయంలో చేపట్టవలసిన ఐదు సూత్రాలను వివరించడం జరుగుతుంది. ఈ విధంగా ప్రతిరోజు కనీసం 90 మంది రైతులను వారి ఇంటి వద్ద కలిసి ప్రస్తుతం వారు సాగు చేస్తున్న పంటలు వివరాలు అలాగే వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని భవిష్యత్తులో చేపట్టవలసిన వ్యవసాయ పద్ధతుల గురించి చర్చించడం జరుగుతుంది. ఈ విధంగా సేకరించిన సమాచారాన్ని క్రూడీకరించి డిసెంబర్ మూడో తేదీన గ్రామసభ నిర్వహించి రబి 2025, ఖరీఫ్ 2026 మరియు రబి 2026 కు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుంది. కావున రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

---

# వైభవంగా శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం.. పాలకమండలి ప్రమాణస్వీకారం.

**చైర్మన్‌గా పసుపులేటి నారాయణ ప్రమాణ స్వీకారం.**

**దేవస్థానం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం.! దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వేణునాధ రెడ్డి. - రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:**
నంద్యాల నియోజకవర్గానికి ఆధ్యాత్మిక కేంద్రమైన, చారిత్రక శ్రీ భీమలింగేశ్వర స్వామి (మూలమఠం) దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా పసుపులేటి నారాయణ నేడు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య, శుభ ముహూర్తంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ప్రముఖ న్యాయవాది టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు హాజరయ్యారు అనంతరం నూతన చైర్మన్ పసుపులేటి నారాయణ కు , సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్రమైన శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున నా పూర్తి సహకారం, తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుంది. నూతన పాలకమండలి చైర్మన్ పసుపులేటి నారాయణ







గారి నాయకత్వంలో దేవస్థానంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశిస్తున్నానని. ధర్మ పరిరక్షణకు, ఆలయ సంస్కృతిని కాపాడటానికి అందరం కృషి చేయాలన్నారు.
నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పసుపులేటి నారాయణ కు ప్రజల్లో మంచి అభిమానం ఉందని, ఆయన నాయకత్వంలో ఆలయానికి నూతన వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన
చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ పసుపులేటి నారాయణ మాట్లాడుతూ.. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కు మరియు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరుస్తాము. భీమలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం రామయ్య , కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, ప్రముఖ పారిశ్రామికవేత రాజారాం, జిల్లెల్ల శ్రీరాములు, చలం బాబు , కామిని మల్లికార్జున , చిన్నంశెట్టి శ్రీనివాసులు , మిద్దె ఉసేని మరియు పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, స్థానిక ప్రముఖులు మరియు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

